బిసి చేతివృత్తుల వారు ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులు చేసుకోవాలి : కలెక్టర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 9, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని బిసిలకు (చేతివృత్తిల వారికి) అందించే లక్ష రూపాయల ఆర్థిక సహాయం కోసం ధరఖాస్తులు ఈ నెల 20వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా చేసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వెనకబడిన తరగతుల (బీసి) సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వెనకబడిన వర్గాలు కులవృత్తులు,చేతివృత్తుల వారికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించనున్నట్లు, దీనికి అర్హులైన లబ్దిదారులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు సమర్పించాలన్నారు. దీనికి సంబంధించి లబ్దిదారులు 18నుంచి 55సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారు వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50వేలు, పట్టణప్రాంతం వారికి 2లక్షల లోపు వార్షిక ఆదాయం కల్గి ఉండాలని అన్నారు. లక్ష రూపాయల ఆర్థిక సహాయం పొందటానికి వెబ్‌సైట్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కులవృత్తి, చేతివృత్తిల వారికి పనిముట్లు, ముడిసరుకులు కొనుగోలు చేయటానికి ఈ ఆర్థిక సహాయం అందజేయబడుతుందని జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు

భవనంపై నుంచి పడి చిన్నారి మృతి

శంకర్‌పల్లి, జూన్ 9 ప్రభాతవార్త:

శంకర్‌పల్లి మండలంలోని మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలోని దొంతనపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు భవనంపై నుంచి కింద పడి మూడున్నర సంవత్సరాల బాలిక రిషిక మృతి చెందింది. ఇందుకు సంబంధించి మోకిలా సిఐ నరేష్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దొంతనపల్లిలో గడుసు శ్రీనివాస్ ఇంట్లో గత ఎనిమిది నెలల నుంచి అద్దెకు నివశిస్తున్న రుద్రాసింగ్, రేష్మికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గురువారం సాయంత్రం కుమారుడికి ఇంట్లో పాలుపడుతుండగా ఆమె ఇద్దరు కుమార్తెలు బయట ఆడుకుంటున్నారు. ఇంతలో భవనంపై నుంచి ఏదో కిందపడినట్లు శబ్దం వినిపించడంతో వచ్చి చూస్తే తన చిన్న కూతురు రిషిక కింద పడిపోయింది. వెంటనే హాస్పిటల్‌కు తీసుకెళ్లగా తలకు బలమైన గాయం కావడంతో చికిత్స పొందుతూ మృతి చెందింది.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

తెలంగాణ సంక్షేమ పథకాలతో ప్రజల్లో సంతోషం

-కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి
-కలెక్టరేట్‌లో అంగరంగ వైభవంగా తెలంగాణ సంక్షేమ పథకాల సంబరాలు
-500మందికి కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులు, ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ
-బిసి చేతివృత్తుల వారికి లక్ష రూపాయల మంజూరు పత్రాల పంపిణీ
-పాల్గొన్న కలెక్టర్, జడ్పీచైర్మన్, రాష్ట్ర చైర్మన్, ప్రముఖులు

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సంక్షేమ పథకాల లబ్దిదారులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న కలెక్టర్,జడ్పీచైర్మన్, రాష్ట్ర నీటి పారుదల సంస్థ చైర్మన్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 9, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల (పంపిణీ) అమలుతో ప్రజలు సంతోషంగ ఉన్నారని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ సంక్షేమ సంబరాల కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగ నిర్వహించారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ అధ్యక్షతన సంక్షేమ సంబరాల లబ్దిదారులతో సమావేశం జరిగింది. దీనిలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి వివిధ పథకాలు బిసి కులవృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం మంజూరు పత్రాలను, పేదలకు ఇంటి స్థలాల పట్టాలను, డిఆర్‌డిఓ ద్వారా డ్వాక్రా మహిళలకు రూ.18కోట్ల చెక్కుల పంపిణీ, వాటితో పాటు సుమారు 500మందికి కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కుల లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వచ్చాక రాష్ట్రంలో అద్భుతమైన అభివృద్ధిని సాధించామన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్‌గా రాణిస్తుందని ఆయన అన్నారు. సంక్షేమ పథకాల అమలులో అన్ని రాష్ట్రాలకు తెలంగాణ మార్గదర్శకంగ మారిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, రెసిడెన్షియల్ స్కూల్స్‌లను ఇంగ్లీష్ బోధన, పల్లె ప్రగతి, డంపింగ్‌యార్డులు, వైకుంఠదామాలు, రైతులకు రైతుబంధు, రైతు భీమా, దళితబంధు, ఆసరా ఫించన్లు, పలు పథకాలు అమలు చేయటంతో పాటు గురుకుల పాఠశాలలు ఏర్పాటు, విదేశీ విద్యకు 20లక్షలు ఇవ్వటం,పేదింటి ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక సహాయం అందించటానికి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం కింద ఒకే రోజు 500మందికి చెక్కులు అందజేసినట్లు మంత్రి వివరించారు. ఆ చెక్కులను ఒకేసారి ఒకే రోజు అందజేయటం చారిత్రాత్మకమని మంత్రి అన్నారు. బిసిలకు చేతివృత్తుల వారికి లక్ష రూపాయల పథకం కింద ఆర్థిక సహాయం కింద కొంత మంది లబ్దిదారులకు మంజూరు చేసి ప్రొసిడింగ్స్‌పత్రాలను అందజేశామన్నారు. ఇళ్లులేని పేదలకు ఇళ్ల స్థలాలు పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణీకి మంజూరు పత్రాలు లబ్దిదారులకు అందజేసినట్లు మంత్రి తెలిపారు. పోలీసుల పనితీరు ప్రగతిని వివరిస్తూ పోలీస్‌ల కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి దేశంలోనే ఆదర్శంగ మారిందన్నారు. సిఎంరిలీఫ్ ఫండ్ చెక్కులు మేడ్చల్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారు 34కోట్ల రూపాయల వరకు లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశామన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించిందని ఆయన అన్నారు. జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ చేపట్టని విధంగ అభి వృద్ధి తెలంగాణలో జరుగుతుందని, సంక్షేమ పథకాలను అమలు చేస్తు న్నారని అన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ అభివృద్ధికి, సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. నీటి పారుదల అభి వృద్ధి సంస్థ చైర్మన్ ప్రకాశ్ మాట్లాడుతూ సిఎం ఎన్నికల్లో ఇచ్చిన హామీల కన్నా ఎక్కువగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నా రు. తెలంగాణలో చేసిన పథకాలను ఇతర రాష్ట్రాల వారు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు, సంబరాలు జిల్లా వ్యాప్తంగ గత వారం రోజుల నుంచి ఘనంగ జరుగుతున్నట్లు తెలిపారు.

ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసి రోజువారీగ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంబరాలు ప్రజలను ఆకట్టుకునే విధంగ కొనసాగు తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో వారితో పాటు జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ అగస్త్య, డిసి ఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, స్థానిక ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, స్థానిక జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, జడ్పీ కోఆప్షన్ సభ్యులు జహీర్, జిల్లా అధికారులు, పలువురు ఎంపిపిలు, జడ్పీటిసిలు, సభ్యులు,మేయర్లు, చైర్మన్లు,కార్పోరేటర్లు,కౌన్సిలర్లు, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, మండలాల అధికారులు, లబ్దిదారులు, నాయకులు, పాల్గొన్నారు.

సంక్షేమ కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయాలి

-ఎంపి రంజీత్ రెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం స్థానిక గౌలికర్ ఫంక్షన్ హాల్‌లో సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్షేమ సంబరాలను వికారాబాద్ శాసన సభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్, ఎంపిపి చంద్రకళ,ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు రంజిత్ రెడ్డి తెలంగాణ గీతాన్ని ఆలపించి సంబరాలను ప్రారంభించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చేవెళ్ల ఎంపి మాట్లాడుతూ....తెలంగాణలో పెద్ద మొత్తంలో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నిబద్ధతకు నిదర్శనమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపడుతునే కుల వృత్తులకుపై ఆధారపడి బతుకుతున్న వారిని దృష్టిలో పెట్టుకొని ఆర్థికంగా బలపడేందుకు లక్షల రూపాయల సమాయాన్ని అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు.గ్రామీణ పరంగా ఆర్థికంగా బాగుంటేనే రైతు సహోదరులు బాగుంటారని ఎంపి అన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ ముతుకు ఆనంద్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల వల్ల కలకలలాడే ఆశ్రమాలు వెలవెలబోతున్నాయని అన్నారు.అమ్మాయిలు దేనిలో తక్కువ కాదని వారిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు.ప్రభుత్వం కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా అందిస్తున్న సహాయంతో రాష్ట్రంలో బాల్యవివాహాలు పూర్తిగా తగ్గిపోయాయని అన్నారు.అనంతరం కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ....దేశంలో ఎక్కడ లేనివిధంగా అవసరం ఉన్నవారికి చేతినిస్తూ సహకారం అందిస్తుందన్నారు.అనంతరం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదిముబారాక్,వివిధ కుల వృతుల వారికి పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి ,ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్,ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డివో విజయ కుమారి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్,షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం,పశుసంవర్ధక శాఖ అధికారి,అనిల్ కుమార్,ఎస్సీ కార్పొరేషన్ ఈడి బాబు మోజెస్ ,జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుభాషిని,ఎంపిడివో సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శం

-ప్రతినెల రూ.6.91కోట్లు ఆసరా పెన్షన్‌లకు ఖర్చు
-సంక్షేమానికి బడ్జెట్‌లో 46శాతం ఖర్చు చేస్తున్న ఎకైక రాష్ట్రం తెలంగాణే
-జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

సంక్షేమ సంబురాల్లో జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, జూన్ 9, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమం అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచిందని జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు.దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని వైష్ణవి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ఆయన హాజరై మాట్లాడారు..నియోజకవర్గంలో ప్రతి నెల ఆసర పెన్షన్‌లకు రూ.6.91కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. సంక్షేమానికి బడ్జెట్‌లో 46 శాతం ఖర్చు చేస్తున్న ఏకైక రాష్ట్రం అదేవిదంగా వ్యవసాయానికి 24గంటల ఉచిత కరెంటు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణేనని అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే వంద మందికి దళిత బందు ఇచ్చామని త్వరలో మరో 1100 మందికి ఈ పథకం క్రింద సహాయం చేయనున్నట్లు చెప్పారు. బిసి వృత్తి దారులకు ప్రభుత్వం లక్ష రూపాయల సహాయం అందజేస్తుందని అదేవిదంగా సొంత స్థలం ఉండి ఇంటి నిర్మాణం చేసుకొవాలనుకునే వారికి ప్రభుత్వం మూడు లక్షలు ఆర్థిక సహాయం అందజేస్తుందని అర్హులైన వారు దరఖాస్తు చేసుకొవాలని వివరించారు. కార్యక్రమంలో మూర్కెట్ కమిటీ చైర్మెన్ చంద్రయ్య,ఎంపిపి కృపేష్,నర్మద, జెడ్పిటిసి జంగమ్మ,పశుసంవర్ధక శాఖ ఏడి వసంత లక్ష్మి,తహసీల్దార్లు రామ్మోహన్, అనిత,సుచరిత,అనితారెడ్డి,ఎంపిడిఒలు క్రాంతికిరణ్, శ్రీనివాస్, విజయలక్ష్మి, అదనపు జిల్లా గ్రామీణ అధికారి జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్‌లో పెద్ద ఎత్తున పాల్గొనండి

-టిపిసిసి ప్రధాన కార్యదర్శి డా. కోట నీలిమ విజ్ఞప్తి

విద్యార్థులకు బ్రోచర్‌ను అందిస్తున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి డా. కోట నీలిమ

బోడుప్పల్ జూన్09 ప్రభాతవార్త: హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ కొనసాగింపుగా జూన్ 18వ తేదీనా నిర్వహించే రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్‌లో విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డా. కోట నీలిమ విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ ఫిర్జాదిగూడలోని ఓ కళాశాలలో డా. కోట నీలిమి విద్యార్థినీ విద్యార్థులను కలసి బ్రోచర్‌ను అందజేసి రాజీవ్ గాంధృ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్‌లో పాల్గొనడానికి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా లాప్‌టాప్, రెండవ బహుమతిగా స్మార్ట్ ఫోన్, మూడవ బహుమతిగా టాబ్లెట్, 10 కన్సోలేషన్ బహుమతులను ప్రధానం చేస్తారని, పేర్ల నమోదు కొరికు ఆఖరు తేది జూన్ 17 అని తెలిపారు. ఈ క్విజ్ కాంపిటీషన్‌లో పాల్గొనదలచిన వారు 7661899 899 నెంబర్‌కు మిస్‌కాల్ ఇచ్చి, రిఫెరల్ కోడ్ 15011 తెలిపి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ కచ్చితంగా అమలు చేస్తామన్నారు. మలిదశ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబానికి రూ. 25వేల పెన్షన్ అందజేస్తామన్నారు. మొదటి సంవత్సరంలోనే 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. ప్రతి యేడాది జూన్ 2న జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తామన్నారు. పారదర్శకంగా ఉద్యోగాలను నియమిస్తామన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేంత వరకు రూ. 4వేల నిరుద్యోగ భృతిని అందిస్తామన్నారు. 18 సంవత్సరాలు పైబడి చదువుకునే ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్లను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షానికి తడిసిన ధాన్యం

-ధాన్యం కొనుగోళ్ళలో నిర్లక్ష్యం వహిస్తున్న డిసిఎంఎస్

వర్షానికి తడిసిన ధాన్యం సంచులు

బషీరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త: ధాన్యం కొనుగోళ్ళలో డిసిఎంఎస్ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్న పట్టించుకునే నాథుడేలేరని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. బషీరాబాద్ మండలం కాశింపూర్ గ్రామంలో డిసిఎంఎస్ అధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కొనుగోలు కేంద్రానికి తరలించిన ధాన్యం డిసిఎంఎస్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా శుక్రవారం కురిసిన వర్షానికి తడిసి ముద్దయింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఆరుగాళం కష్టపడి పండించిన ధాన్యం డిసిఎంఎస్ సిబ్బంది కారణంగా వర్షానికి తడిసి తీరని నష్టం కలిగించిందని అన్నారు. ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాలలో ఏలాంటి ఏర్పాట్లు చేయలేదని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

11న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 9, ప్రభాతవార్త

ఈ నెల 11వ తేదీన ఆదివారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు సజావుగా జరిగేలా పకడ్బంధీగ ఏర్పాట్లు చేయాలని, పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండ అవసరమైన సౌకర్యాలు కల్పించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో టిఎస్‌పిఎస్‌సి గ్రూపు-1పరీక్షలకు సంబంధించి ఏర్పాట్ల కోసం సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, ఛీఫ్ సూపరిండెంట్లు, రూట్ ఆఫీసర్లు సంబంధిత అధికారులకు కలెక్టర్ అమోయ్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగ కలెక్టర్ అమోయ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు నిర్వహించనున్నట్లు గ్రూపు1 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో వికలాంగుల కోసం ప్రభుత్వం ఆదేశాల మేరకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని, స్ట్రాంగ్ రూమ్ నుంచి పరీక్షా కేంద్రాలకు, తిరిగి పరీక్షా కేంద్రం నుంచి స్ట్రాంగ్ రూమ్‌కు పరీక్షల మెటీరియల్ తరలించటంలో అప్రమత్తంగ ఉండి వ్యవరించాలన్నారు.32రూట్లలో జిల్లాలో 49,660మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. వీటి కోసం జిల్లా వ్యాప్తంగ 101 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఎట్టి పరిస్థితితుల్లో పరీక్ష రోజున ఉదయం 10.15తరువాత పరీక్షా కేంద్రంలోకి అనుమతించరాదని అన్నారు. పరీక్షల నియమ నిబంధనలను సంబంధిత అధికారులకు వివరించారు. ఎల క్ట్రానిక్ వస్తువులు, ఫోన్లు అనుమతి ఉండదని, పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిప్యూటీ సెక్రటరీ అంజనేయులు(ఎక్జామ్స్), కలెక్టరేట్ ఎఒ వెంకటేశ్వర్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ కలెక్టరేట్‌లో గ్రూపు-1 పరీక్షల నిర్వాహణపై సంబంధిత అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అమోయ్‌కుమార్,పాల్గొన్న అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, పలువురు అధికారులు

ఆర్టీసీకి ప్రజలకు మధ్య వారధిగా విలేజీ బస్ ఆఫీసర్ సేవలు

- ఆర్టీసీ ఈడీ పురుషోత్తం నాయక్
- డిపో మేనేజర్ ఆధ్వర్యంలో విలేజీ బస్ ఆఫీసర్లకు బ్యాగులు,టీషర్టులు పంపిణీ
- కార్యక్రమాకిని హాజరై మున్సిపల్ చైర్మన్ నరేందర్, కౌన్సిలర్ సర్వర్‌పాష

విలేజ్ బస్ ఆఫీసర్లతో అధికారులు, ప్రజాప్రతినిధులు

షాద్‌నగర్, జూన్ 9, (ప్రభాతవార్త) :

ప్రజలకు మరింత సేవలు అందించడానికే ఆర్టీసీ ఆధ్వర్యంలో విలేజీ బస్ ఆఫీసర్ అనే సేవల ప్రారంభిస్తున్నామని, తద్వార ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని ఆర్టీసీ ఈడీ పురుషోత్తంనాయక్ అన్నారు. షాద్‌నగర్ డిపో మేనేజర్ ఉష ఆధ్వర్యంలో శుక్రవారం విలేజ్ బస్ ఆఫీసర్ అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్టీసీ డిపార్ట్‌మెంట్ ఈడీ పురుషోత్తం నాయక్, స్థానిక మున్సిపల్ చైర్మన్ నరేందర్, కౌన్సిలర్ సర్వర్‌పాషలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని డిపో మేనేజర్ శాలువాలతో, పూల కూండిలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆర్టీసీ డిపార్ట్‌మెంట్ ఈడీ పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతితో ఆర్టీసీ ఎండి, చైర్మన్‌ల సహకారంతో ఆర్టీసీ డిపార్ట్‌మెంట్‌లో విలేజ్ బస్ ఆఫీసర్ అనే వినూత్న కార్యక్రమం చేపట్టామని, ఈ ఆఫీసర్ యొక్క ముఖ్య విధి వినాధాలు ఆర్టీసీకీ, ప్రజలకు వారధిగా పనిచేయడమేనని ఆయన తెలిపారు. ముఖ్యంగా ప్రతి విలేజీలో ఆర్టీసీ సేవల గురించి ప్రజలకు తెలియజేసి ఆర్టీసీలో ప్రయాణం ఎంత సురక్షితమో వివరిస్తారని అన్నారు. అదేవిధంగా ఆర్టీసీ ఆధ్వర్యంల చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరుగుతుందని, విలేజ్ బస్ ఆఫీసర్ వ్యవస్థ రావడంతో ఆర్టీసీ మరింత బలోపేతం అవుతుందని ఆయన అన్నారు. ఆర్టీసీ వ్యవస్థను ఎండి, చైర్మన్‌లు ఎంతో పటిష్టం చేస్తున్నారని, ప్రతి ఉద్యోగిని కంటికి రెప్పలా కపాడుతున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా మున్సిపల్స్ చైర్మన్ నరేందర్ మాట్లాడుతూ.... ప్రజలకు మరింత సేవలు అందించేలా ఆర్టీసీ ఈ వినూత్న కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. అదేవిధంగా ఆర్టీసీ డిపోకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఆయన అన్నారు.

మున్సిపల్ చైర్మన్‌కు బస్టాండ్‌లోని సమస్యలను వివరించిన ఆర్టీసీ సిబ్బంది.

కార్యక్రమం ప్రారంభం అనంతరం కొంత మంది ఆర్టీసీ సిబ్బది మాట్లాడుతూ... ఆర్టీసీ బస్టాండు వద్ద యూ టర్న్ బ్లాక్ చేయడం ద్వార డిపో చాలా నష్టపోతుందని ఈ సమస్యను ఏలాగైనా తీర్చాలని మున్సిపల్ చైర్మన్‌ను కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన మున్సిపల్ చైర్మన్ ఈ విషయాన్ని సంబంధిత ట్రాఫిక్ పోలీసులతో చర్చించి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తగిన విధంగా పరిష్కరం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా బస్టాండ్ ఆవరణలో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఉన్నాయని డిపో మేనేజర్ చైర్మన్‌కు వివరించడంతో వెంటనే ఒక పైపులైన్ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆర్టీసీ సిబ్బంది మున్సిపల్ చైర్మన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ సుధారక్, ఎంఎఫ్ జంగయ్య, విలేజ్ బస్ ఆఫీసర్లు, డ్రైవర్లు, కండక్టర్లు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కులవివక్షను దూరం చేయండి

-చట్టానికి అందరూ సమానమే -జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పి కోటిరెడ్డి

గుడి ఆవరణలో మాట్లాడుతున్న కలెక్టర్,ఎస్పి

దోమ.జూన్ 9 ప్రభాతవార్త :

కులవివక్షకు తావులేకుండా గ్రామంలోని ఇరువర్గాల వారు సోదర భావంతో కలిసి మెలసి ఉండాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.శుక్రవారం నాడు దోమ మండల పరిధిలోని బ్రాహ్మన్‌పల్లి గ్రామంలో గత మాసం గ్రామ హనుమాన్ మందిరములో దళిత వ్యక్తి పూజకు వెళ్ళితె తలెత్తిన గొడవ కారణంగా సమస్య పరిష్కారానికి జిల్లా ఎస్పి కోటిరెడ్డితో కలిసి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మనుషులంతా ఒక్కటేనని దేవాలయం అందరిదని,ఇకముందు ఇలాంటి సంఘటనలు పునావృత్తం కాకుండా అందరు కలిసి మెలిసి ఉండాలని సూచించారు.ప్రతి ఒక్కరు చట్టాన్ని గౌరవించి జరిగిన ఘటనను మరచిపోయి గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని అన్నారు.అనంతరం జిల్లా ఎస్పి కోటిరెడ్డి మాట్లాడుతూ... గుడిలో రఘురాం అనే దళిత వ్యక్తి గుడిలో పూజకు వెళ్ళినందున సమస్య తలెత్తిందని,దళితులకు గుడిలో ప్రవేశం లేదని గొడవ పడటం దురదృష్ట కారమని ఇలాంటి ఘటనలు తిరిగి జరుగకుండా గ్రామంలో అందరు ఐక్యమత్యంగా సోదరభావంతో కలిసి మెలిసి ఉండాలని సూచించారు.ఈ ఘటనలో భాద్యులైన 18 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగి

పాలన అస్తవ్యస్తం...ఆర్భాటానికి సంబురాలు

-కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

విలేకరులతో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

జిల్లెడు చౌదరిగూడ, జూన్ 09,(ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన అస్తవస్తంగ మార్చి ఆర్భాటాల కోసం సంబురాలు జరుపుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడు తున్నారని అన్నారు. ప్రజలకు ఎలాంటి మెలు చేయకుండ దశాబ్ది ఉత్స వాలు నిర్వహించడమేంటని ఆయన ప్రశ్నించారు. ప్రజా పరిపాలన పక్కన పెట్టి అధికారులను సంబురాల చుట్టు తిప్పుతున్నారని పెర్కొన్నా రు. రైతు రుణమాఫి పక్కన పెట్టి రైతు సంబురాలు ఎలా చేస్తారని అన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని ఆయన డి మాండ్ చేశారు. ధళిల బందు పేరుతో ధళితులను మోసం చేసిన ప్రభు త్వం ప్రస్తుతం బీసిలకు లక్ష రూపాయల రుణం అంటు వల వేస్తందని తెలిపారు. ప్రజలను మబ్బెపెట్టే పథకాలు కాకుండ వారికి ఉపయోగపడే పథకాలు తీసుకురావాలని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రె స్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు. కృష్ణారెడ్డి, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, రజిత, వెంకటయ్య, వేణు, భాస్కర్, తదితరులు ఉన్నారు.

కల్లుగీత కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటాం

బాధిత కుటుంబానికి రూ. 15 వేల చెక్కును అందజేస్తున్న రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ ఛైర్మన్ పల్లె రవి కుమార్‌గౌడ్

కడ్తాల్,జూన్ 09 ప్రభాతవార్త :

కల్లు గీత వృత్తిలో భాగంగా ప్రమాదాలకు గురయ్యే కల్లుగీత కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటామని రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ ఛైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ అన్నారు. తాటిచెట్టుపై నుండి పడుతూ ప్రమాదా లకు గురవుతున్న కల్లుగీత కార్మిక కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు రైతుభీమా మాదిరిగా గీతన్న భీమా పథకానికి రూపకల్పన జరుగుతు న్నదని తెలిపారు. ఇటీవల తాటిచెట్టు మీదనుండి పడి తీవ్ర గాయాల పాలైన రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామానికి చెందిన కొంక యాదయ్యగౌడ్ ఇంటికి స్వయానా వెళ్లి ఆయనను పరామర్శించి, వైద్య ఖర్చుల కోసం తక్షణ ఆర్థిక సహాయంగా తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ నుండి రూ. 15 వేల చెక్కును శుక్రవారం ఛైర్మన్ అంద జేశారు. యాదయ్యగౌడ్ కుమారుల చదువుకు సహకరిస్తానని ఆ కుటుం బానికి భరోసా ఇచ్చారు. అనంతరం ముద్విన్ గ్రామంలో నీరా తయారీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రవికుమార్‌గౌడ్ వివరించారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకుడు బాదేపల్లి రాజుగౌడ్, ముద్విన్ సర్పంచ్ యాదయ్యగౌడ్, పామ్ ప్రొడక్ట్స్ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఇనిస్టిట్యూట్ అధినేత సత్యంగౌడ్, నాయకులు చెర్కులింగం గౌడ్, పట్నం నరసింహగౌడ్,పలువురు గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి జూన్9,ప్రభాతవార్త :

సిఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.శుక్రవారం తలకొండ పల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన గన్నోజు భాను ప్రకాష్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన 10వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారునికి బిఆర్ఎస్ సీనియన్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరూ సిఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, నరేందర్ గౌడ్,దస్తగిరి రాజు గుప్తా,జంగయ్య, శ్రీను,విజయ్, పరందా ములు,ప్రహ్లాద్ గౌడ్,శేఖర్,సుల్తాన్,తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

తలకొండపల్లి జూన్9,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల పరిధిలోని పాతకోట తండా గ్రామపంచాయతీకి చెందిన సభావత్ కిషన్ మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న సేవాలాల్ మహారాజ్ సేవా ఫౌండేషన్ ద్వారా 3వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆలివేలు జీర్య నాయ క్,గ్రామ వార్డు మెంబర్స్,తదితరులు పాల్గొన్నారు.

11న ఛలో కొత్తగూడెం

-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి

మొయినాబాద్, జూన్ 9 ప్రభాతవార్త: ఈ నెల 11వ తేదీన భద్రాద్రి కొత్త గూడెంలో జరిగే సిపిఐ ప్రజా గర్జన భారీ బహిరంగ సభను విజయ వంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.రామస్వామి పిలుపు నిచ్చారు. మొయినాబాద్ మండలంలోని కేతిరెడ్డిపల్లి గేటు దగ్గర శుక్రవా రం నాడు బహిరంగ సభకు సంబంధించిన గోడపత్రికను ఆయన ముఖ్య అతిథిగా హాజరై విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 11న కొత్తగూడెంలో జరిగే సిపిఐ ప్రజాగర్జన సభకు కర్షకులు, కార్మి కులు, రైతులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సభకు సిపిఐ జాతీ య కార్యదర్శి డి.రాజా హాజరవుతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్ర భుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి 9 సంవత్సరా లుగా ప్రజలను మోసం చేస్తు పబ్బం గడుపుతున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల పార్టీ కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి ఎండి మక్బుల్, మొయినాబాద్ మండల కార్యదర్శి కె.శ్రీనివా స్,మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల రమాదేవి, ఎం డి అప్సర్, మహేందర్‌రెడ్డి, కమ్మరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ ప్రజా గర్జన భారీ బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.రామస్వామి

దశాబ్ది వేడుకల్లో చెరువుకు బోనాల ఊరేగింపు

ఘట్‌కేసర్, జూన్ 9, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి, వ్యవసాయరంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఘట్‌కేసర్‌లో ఊరురా చెరువుల పండుగ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, కౌన్సిలర్లు, మహిళలతో కలిసి బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి చిన్నచెరువు కట్టపై ఉన్న కట్టమైసమ్మ అమ్మవారికి నైవేధ్యం సమర్పించి మొక్కులు తీర్చుకు న్నారు. ఈసందర్భ ంగా చైర్‌పర్సన్ పావని యాదవ్, కమీషనర్ వేమనరెడ్డి, ఎస్ఐ అశోక్‌లు చెరువు తూము వద్ద కొబ్బరికాయలు కొట్టి నీటికి పూజ చేశారు. అనంతరం చెరువుకట్టపై గుంటిగూడెం మహిళలతో బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. ఈసందర్భంగా చెరువుకట్టపై అందరూ సహపంక్తి బోజనాలు చేశారు. గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన చెరువులను రాష్ట్ర ప్రభుత్వం పునరు ద్ధరించి పూడికలు తీసి అభివృద్ధి చేయడంతో వర్షపు నీటితో చెరువులు నిండి భూగర్భజలాలు వృద్ధి చెందాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు బొ

ఘట్‌కేసర్ చిన్నచెరువుకు బోనాలను తీసుకువెళ్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్

క్క సంగీతా ప్రభాకర్‌రెడ్డి, సల్లూరి నాగజ్యోతి నర్సింగ్‌రావు, బర్ల శశికళ దేవేం దర్, కడుపొల్ల మల్లేశ్, షేక్‌జహంగీర్, మున్సిపల్ మేనేజర్ మర్రి అంజిరెడ్డి, స్వ చ్ఛసర్వేక్షన్ ఇంచార్జ్ యోగేశ్, పర్యావరణ ఇంజనీర్ రాజేశ్, సిబ్బంది, నాయ కులు పాల్గొన్నారు.

అన్నోజిగూడలో ఘనంగా బిర్సా ముండా వర్ధంతి వేడుకలు

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 9, ప్రభాతవార్త:

పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో తొలితరం గిరిజన యోధుడు శ్రీ భగవాన్ బిర్సా ముండా 123 వ వర్ధంతి వేడుకలు బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనం గా జరిగాయి. మున్సిపల్ బీజేపీ ఎస్‌టీ మోర్చా అధ్యక్షుడు తరుణ్ నాయక్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి వేడుకల్లో బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ నాయకులు నానావత్ బిక్కునాయక్, మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు సురేశ్ నాయక్, నాయకులు మెట్టు నర్సింహ రెడ్డి, కనకాచారి, శివ, సాయిరాజ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

బషీరాబాద్,జూన్ 09,ప్రభాతవార్త:

బషీరాబాద్ మండల పరిధిలోని మైల్వార్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల. 1992లో పదవ తరగతి విద్యానభ్యసించిన పూర్వ విద్యార్థులు శుక్రవారం నాడు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.తమకు విద్యాబోధన చేసిన గురువుల కు ఈ వేదికపై ఆహ్వానించి పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వివిధ వృత్తులలో,ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గతాన్ని గుర్తుచేస్తూ తాము చదువుకున్న పాఠశాలలో కలిసి ఆత్మీయ సమ్మే ళనం నిర్వహించటం సంతోషంగా ఉందన్ని మాటల్లో చెప్పలేని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

భారీ వర్షానికి కూలిన చెట్లు

-రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు

రోడ్డుపై నేలకొరిగిన చెట్టు

బషీరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:

భారీ వర్షానికి రోడ్డపై చెట్లు ఒరగడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పాడ్డాయి.శుక్రవారం కురిసిన భారీ వర్షానికి బషీరాబాద్ -తాండూరు ప్రధాన రహదారిపై రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లు విరిగిపడ్డాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రోడ్డుకు ఇరువైపుల ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు,వాహనదారులు కోరుతున్నారు.

గాలి దుమారానికి కూలిన క్రీడాప్రాంగణం బోర్డు

విరిగిపడిన క్రీడాప్రాంగణం బోర్డు

బషీరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:

గాలి దుమారానికి క్రీడా ప్రాంగణం బోర్డు నేలకొరిగిన సంఘటన బషీరాబాద్ మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. బషీరాబాద్ మండలంలోని కాశీం పూర్ గ్రామంలో క్రీడాప్రాంగణం ఏర్పాటు చేసారు. శుక్రవారం వీచిన గాలి దుమారానికి క్రీడా ప్రాంగణం బోర్డు విరిగిపడింది. నాసీరకం పనులు చేపట్టడం వల్లే క్రీడాప్రాంగణం బోర్డు నేలకొరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు.

బస్సులను పునఃప్రారంభించాలి : రవీందర్‌గుప్తా

యాచారం, జూన్ 9 ప్రభాతవార్త

జూన్ 11తో వేసవి సెలవులు పూర్తి అయిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 12 నుండి పాఠశాలలు పున:ప్రారంభమవుతున్న నేపధ్యంలో అన్ని యాజ మాన్యాల పరిధిలోని పాఠశాలలు 2023-24 విద్యా సంవత్సరానికి పున: ప్రారంభమవుతున్నాయని స్వచ్ఛంధ సేవా కర్త రవీందర్‌గుప్తా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలు పున:ప్రారంభమవుతున్న నేపధ్యంలో విద్యా ర్థుల కోరిక మేరకు ప్రజాప్రతినిధులు, అధికారులు సెలవుల కారణంగా రద్దు చేయబడిన ఆర్‌టిసి బస్సులను పున: ప్రారంభించాలని ఆయన కోరారు. బస్సు లు లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు వేసవిలో చాలా ఇబ్బందులు ఎదు ర్కొన్నారని, ఆర్‌టిసి అధికారులను బస్సులను నడపాలని కోరినా పట్టించు కోలేదన్నారు. ఇప్పటికైనా ఆర్‌టిసి అధికారులు డిపో పరిధిలో అన్ని గ్రామీణ ప్రాంతాలకు బండ్ చేసి బస్సు సర్వీస్‌లను పునరుద్దరించాలని ఆయన కోరారు.

కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులు పొందిన లబ్ధిదారులు

మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా కెఎల్, ఎస్ఎం చెక్కులు అందుకున్న లబ్ధిదారులు

ఘట్‌కేసర్, జూన్ 9, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, మండలానికి చెందిన కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకం లబ్ధిదారులు శు క్రవారం చెక్కులను అందుకున్నారు. జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన సంక్షేమ సంబురాలు, లబ్ధిదారులతో సభలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందుకున్నారు. ఘట్‌కేసర్ మండలానికి సంబంధించి 68, మున్సిపాలిటీకి 57 చొప్పున కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులను తహశీల్దార్ విజయలక్ష్మిల ద్వారా మంత్రి, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా లబ్ధిదారులు చె క్కులను పొందారు. మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, నాయబ్ తహశీల్దార్ భాస్కర్‌రెడ్డి, గిర్దావర్ అలేఖ్య, కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి, సల్లూరి నాగజ్యోతి, బేతాల నర్సింగ్ రావు, కోఆప్షన్‌సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియా తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ ప్రయోజనాలపై దృష్టి సారిస్తోంది

శామీర్‌పేట జూన్9,ప్రభాతవార్త : అగ్రగామిగా ఉన్న ఎప్సన్‌కు సినీ నటి రష్మి క మందన్నను తమ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటారని ప్రకటించింది. ప్రజా దరణ కలిగినఈ ప్రఖ్యాత నటి దేశంలో ఎప్సన్ ఉత్పత్తులకు ప్రచారం చేసేందు కు ఆమె సహకరించనున్నారు.జూన్‌లో ఎప్సన్ ఎకోట్యాంక్ ప్రింటర్స్ కోసం రూపొందించిన మల్టీ మీడియా క్యాంపెయిన్‌లో ఆమె మొదటిగా కనిపించనున్నా రు.అత్యంత విజయవంతమైన ఎప్సన్ ఎకో ట్యాంక్ ప్రింటర్ల ఆర్థిక,పర్యావరణ అనుకుల ప్రయోజనాలపై క్యాంపెయిన్ దృష్టి సారిస్తోందని వెల్లడించారు.

నేడు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సుపరిపాలన దినోత్సవం : కలెక్టర్

-వేడుకల్లో పాల్గొననున్న మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 9, ప్రభాతవార్త :

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగ శనివారం సుపరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు మేడ్చ ల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ నెల 2నుంచి 22వ తేదీ వరకు తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నందున ప్రభుత్వ సూచనల మేరకు శనివారం సుపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వేడుకలకు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి విచ్చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో సుపరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. దీనిలో పరిపాలనా సౌలభ్యం విషయంపై గతంలో ఉన్న పరిస్థితి, ప్రస్తుత పరిస్థితిపై సుపరిపాలన అంశంపై పలువురు మాట్లాడ నున్నారు. వివిధ శాఖలవారీగ పరిపాలన సౌలభ్యంపై వివరించనున్నారు.

చెరువుకు మంత్రి పూజ చేయడంపై పట్టాదారుల ఖండన

ఘట్‌కేసర్, జూన్ 9, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని చెరువులో చేపలవేట, పూజలు చేయకూడదని న్యాయస్థానం ఉత్వర్వులు ఉన్న ప్పటికి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి ఊరురూ చెరువుల పండగ చేసి పూజలు చేయడం చట్టవ్యతిరేకమని పట్టాదారుడు పి.భగవాన్‌దాస్ పేర్కొన్నా రు. సర్వేనంబర్లు 814, 815, 816లోని తమకు చెందిన పట్టాభూమిలోని చెరువులో ఏలాంటి కార్యక్రమాలు చేయవద్దని హైకోర్టు స్పష్టంగా ఆదేశాలు జారీ చేసిందని మంత్రి మల్లారెడ్డితో పాటు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు చెరువునీటిలో పూజలు చేయడాన్ని పూస కుటుంబసభ్యులందరం తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. న్యాయస్థానం ఆదేశాలను అందరూ పాటించాలని అందుకు వ్యతిరేకంగా కార్యకలాపాలు చేస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయని భగవాన్‌దాస్ స్పష్టం చేశారు.

ముదిరాజ్ మత్స్యకారులకు సమాచారం లేదు

-చెరువు పండుగపై అభ్యంతరం

ఘట్‌కేసర్, జూన్ 9, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో గురువారం నిర్వహించిన ఊరురా చెరువుల పండుగ కార్యక్రమంపై తమకు ఏలాంటి సమాచారం ఇవ్వ కుండా అవమానపరిచారని ముదిరాజ్ మత్స్యకారుల సంఘం నాయకులు పే ర్కొన్నారు. ఘట్‌కేసర్‌లో శుక్రవారం వారు మాట్లాడుతూ చిన్నచెరువులో చేపలు వేసుకొని గత 70 ఏళ్లుగా ముదిరాజ్ మత్స్యకారులు జీవనోపాధి పొందుతున్నా మని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్, కమీషనర్‌లు తమకు ఏలాంటి సమా చారం ఇవ్వకుండా చెరువుకట్టపై పండుగ చేయడం తమను అవమానించడమే అని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మత్స్యకారులకు సమాచారం లేకుంగా చె రువు పండుగ చేసి తమకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం సమంజసంగా లేదన్నా రు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఒంటెద్దు పోకడలతో కార్యక్రమం చేస్తున్నారని ఇక మీదట ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ మత్స్యకార సంఘం నాయకులు మెడబోయిన నరేశ్, బర్ల హరిశంకర్, బర్ల రాములు, పెద్దబోయిన సాయికుమార్‌లు పేర్కొన్నారు.

ట్రాక్టర్,బైక్ ఢీ-బాలుడి మృతి

-ముగ్గురికి గాయాలు-కేసు నమోదు

కొడంగల్,జూన్ 9ప్రభాతవార్త : ట్రాక్టర్,ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో బాలుడు మృతిచెందగా మరో ముగ్గురికి గాయాలైన ఘటన శుక్రవారం రాత్రి మండల పరిధిలోని చిట్లపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది.సంఘటనకు సంబందించి ఎస్సై రవిగౌడ్ కథనం మేరకు..మండల పరిధిలోని నాగారం గ్రా మానికి చెందిన మ్యాతరి లక్ష్మప్ప బాల్య పల్లితో కలిసి తన మామ భీమయ్య కోస్గీలో చనిపోవడంతో అంత్యక్రియల నిమిత్తం ద్విచక్ర వాహనంఎ కోస్గీకి వెళ్ళా డు.అంత్యక్రియల అనంతరం తిరుగు ప్రయాణంలో స్వగ్రామానికి ద్విచక్ర వాహ నం టీఎస్34డి3502పై వస్తుండగా చిట్లపల్లి గ్రామ శివారులో వెనుకాల నుంచి వస్తున్న ట్రాక్టర్ ఇంజన్ నెంబర్ 234597డీఎక్స్‌ను అతివేగంగా అజాగ్రత్తతో నడుపుతు ద్విచక్ర వాహానాన్ని ఢీకొట్టాడు.ఈ క్రమంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న లక్ష్మప్ప చిన్న కుమారుడు మ్యాతరి అఖిల్(7) కిందపడడంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు.సంఘటనలో లక్ష్మప్ప పెద్ద కుమారుడు మ్యాతరి గోపి(12) ఎడమకాలకు బలమైన రక్త గాయాలు కాగా లక్ష్మప్ప భార్య అనిత,కూతురు లక్ష్మిలకు స్వల్పగాయాలైనట్లు ఎస్సై తెలి పారు. బలమైన గాయాలైన లక్ష్మప్ప పెద్ద కుమారుడు గోపిని కొడంగల్ ప్రభు త్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స నిమిత్తం తాండూర్ జిల్లా ఆసుపత్రి కి తరలించినట్లు తెలిపారు.సంఘటనపై బాధితుడు మ్యాతరి లక్ష్మప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవిగౌడ తెలిపారు.

ఆర్టీసీ విలేజ్‌బస్ అధికారిగా రాంచందర్ నియామకం

ఘట్‌కేసర్, జూన్ 9, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ విలేజ్ బస్ అధికారిగా రాజబో యిన రాంచందర్ యాదవ్ నియమితులయ్యారు. ఘట్‌కేసర్ పట్టణానికి చెంది న రాంచందర్ ఉప్పల్‌డిపోలో విధులు నిర్వహిస్తుండగా గ్రామాల్లో ప్రయాణికు లకు సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు ఆయనను స్థానిక విలేజ్‌బస్ అధికారి గా నియమించారు. ఈమేరకు ఉప్పల్‌డిఎం మురళీధర్‌రెడ్డి, సీఐ ఆర్.మంజు లదేవి, ఉప్పల్ ట్రాఫిక్ సీఐ నాగుల అశోక్‌ల సమక్షంలో రాంచందర్ విబీటగా నియమితులైనట్లు తెలిపారు. ఘట్‌కేసర్ మండలంలో ఆర్టీసీ ప్రయాణికుల సమస్యలను అధ్యయంన చేసి ప్రజాప్రతినిధులు, ప్రజలతో మాట్లాడి సమస్యలు తీర్చి మెరుగైన రవాణా సేవలు అందించేందుకు తన భాధ్యతలను నిర్వహి స్తానని రాంచందర్ తెలిపారు.

వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

మంత్రి తన్నీరు హరీష్‌రావు

కోహేడ, జూన్ 9, ప్రభాతవార్త : వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం లభి స్తుందని రాష్ట్ర ఆర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మం డల పరిధిలోని బస్వాపూర్‌లో శుక్రవారం గ్రామంలో జరుగుతున్ననాభి శిల శ్రీలక్ష్మీ భూలక్ష్మీ బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలలో ఆయన పాల్గొ న్నారు. అంతకుముందు గ్రామంలో రూ.8 లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఎమ్మెల్యే సతీష్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటి రోజా శర్మ, హన్మ కొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్, ఎంపిపి కొక్కుల కిర్తి సురేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమా జంలో ఉరుకుల పరుగుల జీవితంలో శరీర ధారు ధ్యం లేక అనారోగ్య సమస్య లకు గురవుతున్నారని తెలిపారు. ప్రజలు, యువత ఓపెన్‌జిమ్‌ను సద్విని యోగం చేసుకొని ఆరోగ్యవంతంగా జీవించా లని ఆకాంక్షించారు. తెలంగాణ పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబం అన్నారు. గ్రామాభివృద్ధికి నిధులు కేటాయిస్తామన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి నాగరాజు శ్యామల మదుసూదన్‌రావు, సర్పంచ్ ఎడబోయిన సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

త్వరలో అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో బహిరంగ సభ

బిజెపి నియోజకవర్గ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్

నర్సాపూర్, జూన్ 9,ప్రభాతవార్త: నర్సాపూర్‌లోని బిజెపి కార్యాలయం లో శుక్రవారం ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ ఆధ్వ ర్యంలో మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మోర్చాల అధ్యక్షులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్దాస్ మల్లేష్‌గౌడ్ మాట్లా డుతూ అసెంబ్లీ పరిధిలో ఒక బహిరంగ సభను త్వరలో నిర్వహించడం జరుగుతుందన్నారు. బహిరంగ సభకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఆయన కోరారు. కాగా బహిరంగ సభ స్థలిని, సమయాన్ని, తేదీని త్వరలో తెలియజేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగసాని సురేశ్, నాయకులు బాల్‌రెడ్డి, ఐటి సెల్ జిల్లా కన్వీ నర్ సందీప్, బిజెపివైఎం పట్టణ అధ్యక్షుడు కుమార్, వెల్దుర్తి అధ్యక్షుడు నవీన్, పాల్గొన్నారు.

నందిగామలో శరవేగంగా అండర్ డ్రైనేజీ పనులు

-ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న సర్పంచ్ వెంకట్ రెడ్డి

నందిగామలోని 6వ.వార్డులో అండర్ డ్రైనేజీ మరమ్మతు పనుల్లో నిమగ్నమైన గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బంది

నందిగామ జూన్9,ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నందిగామలో సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ఆధ్వ ర్యంలో అండర్ డ్రైనేజీ,సిసి రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా కోనసా గుతున్నాయి.గ్రామపంచాయతీలోని 6వ.వార్డులో ఇరుకుగా ఉన్న రోడ్ల ను విస్తరిస్తూ రహదారులను రాకపోకలకు ఇబ్బందులు కల్గకుండా సౌక ర్యవంతంగా తీర్చిదిద్దుతున్నారు.ఈ పనుల్లో ఉప సర్పంచ్ మెక్కొండ కుమార్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు ఎర్రగారి రమేష్,వార్డు సభ్యుడు ఈశ్వర్ యాదవ్,నాయకులు తుప్పుడు నర్సింలు,శివ్వగల రమేష్,కోర్ర గోపాల్,కోర్ర నర్సింలు,జాంగారి రాములు,నరేష్,సప్పిడి మహేశ్ గ్రామ స్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వ

లక్ష రుణం 14కులాలకే కాదు.. అన్ని కులాలకు ఇవ్వాలి

బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, ఎర్రసత్యనారాయణ

హైదరాబాద్,జూన్ 9,ప్రభాతవార్త: రాష్ట్రప్రభుత్వం లక్షరుణం 14కులాలకు మాత్రమే కాకుండా రాష్ట్రంలోని 130 బిసికులాలకు వర్తింపజేయాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం బిసిభవన్‌లో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొన్నికులాలకే లక్షరుణం ప్రకటించడం వల్ల బిసిలలోని మిగతా కులాలు ఆందోళన చెందుతున్నాయన్నారు. ముఖ్యంగా పద్మశాలి, ముదిరాజ్ ,గౌడ,యిడిగ, కురుమ, మున్నూరుకాపు, బెస్త ,బోయ ,వాల్మికి,బలిజ, లింగాయత్ తదితరకులాలకు కూడా ఈరుణాలు మంజూరు చేయాలన్నారు. లేకుండా వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌పార్టీ బిసిల ఆగ్రహానికి గురికావస్తుందన్నారు. ముఖ్యంగా సిఎం కెసిఆర్‌కు కేవలం ఎన్నికలు వచ్చినప్పుడే బిసిలకు గుర్తుకువస్తారని 9ఏళ్ల కాలంలో ఒక్కబిసికూడా రుణం మంజూరు చేయలేదన్నారు. గతంలో ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా బిసి బంధు పథకం పెట్టి వెంటనే దాన్ని అమలు చేయాలని అలాగే గత ఎన్నికలకు ముందు తీసుకున్న 5లక్షల 77వేల దరఖాస్తులకు సబ్సిడీ రుణాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, నీల వెంకటేష్, అనంతయ్య, సుధాకర్, వేముల రామకృష్ణ, సి.రాజేందర్, నిమ్మల వీరన్న, భూపేష్‌సాగర్, మోడీరామ్‌దేవ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వంద సీట్లు గెలవటం ఖాయం

హోంమంత్రి మహమూద్ అలీ

సమావేశంలో మాట్లాడుతున్న హోంశాఖామంత్రి మహమూద్ అలీ

ధర్నాచౌక్, జూన్ 9, ప్రభాతవార్త: రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ వంద సీట్లు గెలవటం ఖాయమని రాష్ట్ర హోంశాఖామంత్రి మహమూద్ అలీ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ముషీరాబాద్‌లోని కషీష్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు ఆయన స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో పేదల కోసం సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని తెలిపారు. గత 9 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంను ఎంతో అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దేనని, తెలంగాణలో మరో 50 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా రోజు రోజుకు బీఆర్ఎస్‌కు ఆదరణ పెరుగుతోందని అన్నారు. ఈ సందర్భంగా కులాంతర వివాహం చేసుకున్న మూడు జంటలకు సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో రెండు లక్షల పదివేల చొప్పున చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ వి.శ్రీనివాసరెడ్డి, జీహెచ్ఎంసీ డిప్యూటి కమీషనర్ యాదయ్య, ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ పవన్‌కుమార్, ఎమ్మార్వోలు అయ్యప్ప, మల్లేశం, యువనేత ముఠా జైసింహా, స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఎడ్ల హరిబాబుయాదవ్, పెంటారెడ్డి, డిప్యూటి ఎమ్మార్వో హేమంత్, అధికారులు సన్నీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

కొంపల్లి, జూన్ 9 ప్రభాతవార్త : కొంపల్లి మున్సిపాలిటీకి చెందిన ఆశమ్మ, తేజ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక సమస్యల వలన చికిత్స చేయించుకోలేక ప్రభుత్వ విప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును ఆశ్రయించారు స్పందించిన ఆయన సిఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా ఆశమ్మకు రూ,40వేల500లు, తేజలకు రూ,60వేలను మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన చెక్కులను శుక్రవారం ఆయన కార్యాలయంలో లబ్దిదారులకు అంద జేశారు. కార్యక్రమంలో డిఎంసి వైస్‌చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్ శంభీపూర్‌క్రిష్ణ, కొంపల్లి కో-ఆప్షన్ సభ్యురాలు మంగమ్మ, నాయకులు రావల్‌కోల్ సాయికిరణ్‌గౌడ్, లబ్దిదారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను కొనుగోలు చేయవద్దు : తహసీల్దార్ పద్మప్రియ

దుండిగల్, జూన్ 9 ప్రభాతవార్త : ప్రభుత్వ స్థలాల్లో క్రయవిక్రయాలు జరుపవద్దని గండి మైసమ్మ-దుండిగల్ తహసీల్దార్ పద్మప్రియ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బహదూర్‌పల్లి సర్వేనంబర్ 239లోని మూడు ఎకరాల ప్రభుత్వ స్థలంలో కొందరూ వ్యక్తులు లేఅవుట్ వేసి ప్లాట్లు విక్రయిస్తున్నట్లు స్థానికంగా తమకు ఫిర్యాదులు అందాయని, అట్టి స్థలంలో ఎలాంటి క్రయవిక్రయాలకు పాల్పడవద్దని, నిబంధనలు మీరి ఎవరైన ప్రవర్తిస్తే చట్టపర మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గొడుగులు పంపిణీ చేసిన సామాజిక కార్యకర్త రవీందర్‌ముదిరాజ్

జీడిమెట్ల, జూన్ 9 ప్రభాతవార్త : మండువే సవిలో నిలువ నీడ లేకుండా రోడ్డు పక్కన కూరగాయాలు, పండ్లు అమ్ముకుంటున్న మహిళలను చూసిన సామాజిక కార్యకర్త, పర్యావరణవేత్త రవీందర్‌ముదిరాజ్ చలించిపోయారు. వేసవి తాపాన్ని ఎలా తట్టుకుంటున్నారని వారిని అడిగితెలుసుకున్న ఆయన తన సొంత డబ్బులతో గొడుగులను కొనుగోలు చేసి వారికి అందజేశారు. ఈసంద ర్భంగా రవీందర్‌ముదిరాజ్ మాట్లాడుతూ పొట్టకూటి కోసం రోడ్డు పక్కన చిరు వ్యాపారాలు చేసుకునే వారికి తమవంతు సహా కారం అందించాలని కోరారు.

బీఆర్ఎస్‌కు రెండు భవనాలు ఎందుకు?

టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

ధర్నాచౌక్, జూన్ 9, ప్రభాతవార్త: ఏ పార్టీకి లేని విధంగా బీఆర్ఎస్ పార్టీకి మాత్రం రెండు భవనాలు ఎందుకు అని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ప్రశ్నించారు. శుక్రవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కర్యాలయంగా తెలంగాణ భవన్‌ను వాడుకుంటూ కోకాపేటలో 11 ఎకరాలను నామమాత్రపు ధరకే దోచుకుని భారత్ భవన్‌పేరుతో శంఖుస్థాపన చేశారని, అంతే కాకుండా ప్రతి జిల్లాలో కూడా పార్టీ ఆఫీసుల పేరుతో విలువైన భూములను కాజేశారని విమర్శించారు. కరీంనగర్‌లో 8 కోట్ల విలువైన భూమని 10 లక్షలకు, మహబూబాబాద్‌లో 40 లక్షల రూపాయల భూమిని 4.9 లక్షలకు, కొత్తగూడెంలో 10 కోట్ల విలువైన భూమిని 6 లక్షలకు, నల్గొండలో 50 వేల గజం ఉన్నచోట వంద రూపాయలకే గజం లెక్కన, సిరిసిల్లలో 5 కోట్ల భూమిని 8 లక్షలకు, ఈ విధంగా అన్ని జిల్లా కేంద్రాలలో ఉన్న ప్రభుత్వ భూములను భావితరాలకు మిగల్చకుండా దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జరుగుతున్న భూ అవినీతిని వెలికి తీయటానికి కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, పెద్దోజు రవీంద్రాచారి, వి.దుర్గారావు, యాదగిరి, రవిగౌడ్ పాల్గొన్నారు.

పేదల సమస్యల పరిష్కారానికి సొంత నిధులు అందించి సహకరిస్తా

బీఆర్ఎస్ నాయకులు శ్రీగణేష్

కంటోన్మెంట్ నియోజకవర్గం లోని 105 గల్లీలో డ్రైనేజీ పైప్ లైన్ పనులకు భూమి పూజ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు శ్రీగణేష్

బేగంపేట జూన్ 9,ప్రభాతవార్త : కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని రసూల్‌పురా పరిధిలోని పలు బస్తీలలో ముఖ్యంగా పేదలు ఎక్కువగా నివసిస్తుం టారని, వారు ఎదుర్కొంటున్న సమ స్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని,కంటోన్మెంట్ నియోజ కవర్గం బీఆర్ఎస్ నాయకులు శ్రీగణేష్ అన్నారు. శుక్రవారం నియోజక వర్గం పరిధిలోని రసూల్‌పురా పరిధి లోని పలు బస్తీలలో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా 105గల్లీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన ఆరాతీసారు.ఈ సందర్భంగా ప్రతి ఏటా వర్షాకాలం వచ్చిందంటే నాలా పక్కన నివసిస్తున్న తమ ఇండ్లలోకి నాలా నీరు వచ్చి ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు.అలాగే బస్తీ నుంచి నాలాలోకి డ్రైనేజీ లైన్ నీరు వెళ్లేందుకు లైన్ లేక పోవడంతో నీరంతా వీధిలోని చివరి ఇంటి వద్ద నిల్చి ఉంటుందని.అలా నిల్చిన నీటిని నాలాలోకి పంపేందుకు వీలుగా డ్రైనేజీ పైప్‌లైన్ ను నూతనంగా నిర్మించాలని బస్తీ వాసులు శ్రీగణేష్ దృష్టికి తీసుకు వచ్చారు.స్పందించిన ఆయన వెంటనే సమస్య ను పరిష్కరించేందుకు వీలుగా ఆ ప్రాంతంలో బస్తీ వాసుల సహకారంతో తన సొంత నిధులతో డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మించేందుకు ముందుకు వచ్చారు.వెంటనే పైప్ లైన్ ఏర్పాటుకు ఆయన పైపులు తెప్పించి భూగర్భడ్రైనేజీ పనులకు స్థానికులతో కల్సి శంఖుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు కె.యాదగిరి,ఎమ్. మల్లేష్,కె.నర్సయ్య,సిద్దయ్య,లక్ష్మి,రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాల్లో ప్రతిభ కనబర్చాలి

మధుకర్ నాయక్

కంటోన్మెంట్ బోర్డులో వేసవి శిక్షణ ముగింపు వేడుకల్లో పాల్గొన్న సిఈఓ మధుకర్ నాయక్, బోర్డు సభ్యుడు రామకృష్ణ తదితరులు

అడ్డగుట్ట, జూన్ 9 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు కొంత సమయాన్ని క్రీడల కోసం కెటాయించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహిం చాలని కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్, సివిలియన్ నామినేటెడ్ మెంబర్ జె.రామకృష్ణలు తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు వేడుకలకు వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్రీడా కారులకు కంటోన్మెంట్ బోర్డు అన్ని విధాలా సహా య సహకారాలు అందించేందుకు ఈ ఎనసంవత్సరం నుంచి బోర్డు ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి, బొల్లారం, తిరుమలగిరి, మట్‌పోర్ట్ ప్లేగౌండ్‌లలో వేసవి శిక్షణా శిబిరాలను 40 రోజుల పాటు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపరిండెంట్ ఎం.దేవేందర్, ఇన్‌స్పెక్టర్ ఆకుల మహేం దర్, పరశరామ్,కోచ్‌లు మోహన్, సూర్య, రవి, రాజన్, ఉదయ్ కుమార్,విజయ్ బాబు, క్రీడాకారులు పాల్గొన్నారు.

వాగ్దానాల అమలులో ప్రభుత్వం ముందుంటుంది

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

రాజీవ్‌గాంధీ నగర్‌లో పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్

యూసుఫ్‌గూడ, జూన్ 9, ప్రభాతవార్త : ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎపుడు ముందుంటుందని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం రాజీవ్ గాంధీనగర్‌లో రూ.95లక్షల వ్యయంతో పార్కు అభివృద్ధి పనులకు స్థానిక కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికపుడు పాదయాత్రలు నిర్వహించి అభి వృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఈప్రాంతంలో కోట్లాది రూపాయలతో ప్రజల కు మౌళిక సదుపాయాలు పార్కులు, ఇండోర్‌స్టేడియంలు, రోడ్లు, డ్రైనేజి, మంచి నీటి పైప్‌లైన్ పనులు, ఫ్లైయవర్‌లు, అండర్ పాస్ రోడ్లు, కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్, పెన్షన్‌లు, ఈవిధంగా అనేక పథకాలను కూడా అమలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్, డియు.ఆనంద్, ఏయి.రంజిత్, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, అబ్దుల్ హమీద్, జ్ఞానేశ్వర్, సంపత్‌రెడ్డి, ధన్‌రాజ్, యోగిరాజు స్వామి, బ్రహ్మం, పార్వతమ్మ, ముత్యాల దుర్గ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

సంపద పెంచి పేదలకు పంచుతున్న సిఎం కెసిఆర్: ఎడ్ల సుధాకర్‌రెడ్డి

అంబర్‌పేటలో తహశీల్దార్ లలిత, ప్రభుత్వ సంక్షేమ లబ్ధిదారులను సన్మానిస్తున్న ఎడ్ల సుధాకర్‌రెడ్డి, గరిగంటి రమేష్, పులి జగన్ తదితరులు

హైదరాబాద్, జూన్ 9 ప్రభాత వార్త : తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షే మ పథ కాలు దేశానికే ఆదర్శంగా నిలిచా యని అంబర్‌పేట నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జీ ఎడ్ల సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా అంబర్‌పేట తహశీల్దార్ కార్యాలయంలో ఎడ్ల సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు సందడి చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ లలిత, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎడ్ల సుధాకర్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. అనంతరం లాల్‌బాగ్ మజీద్,గోల్నాక డివిజన్‌లో పర్యటించి సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సంపద పెంచి పేదలకు పంచారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పులి జగన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, నాగేష్‌గౌడ్, మురళీకృష్ణ, దేవిరెడ్డి విజితారెడ్డి, బివి రమణ, వెంకటమ్మ, నాగమణి, అండాలు, జనార్థన్, చందర్‌చారి, శంకర్, జెడి రాహుల్, బాబా గౌస్‌పాషా, ప్రకాష్‌రెడ్డి, సామయిపూర్ణదేవి, లతీఫ్, అనీఫ్ పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయంలో పూజలు



కంటోన్మెంట్ పోచమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న జంపనప్రతాప్

కంటోన్మెంట్,జూన్ 9 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 1వ వార్డు బాపూజీ నగర్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ పోచమ్మ దేవాలయంలో శుక్రవారం నిర్వహించిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఎనభ్యులు శంకర్, రాము, సంపత్, రాజు,అజిత్, దుర్గయ్య, రామారావ్ తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

దళిత మహిళా మండలి గౌరవ సలహాదారు టి.రమణయ్య

హైదరాబాద్, ఏప్రిల్ జూన్ 9,ప్రభాతవార్త: భూకబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని దళిత మహిళా మండలి గౌరవ సలహాదారు టి.రమణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా శంశిగూడలో ఎస్సీ,ఎస్టీ బీసిలకు 256మందికి ప్రభుత్వ భూమిలో ఇళ్లస్థలాల పట్టాలు ఇచ్చిందని అయితే ఈభూమిని ఈటెల రాజేందర్ బంధువులు కబ్జా చేశారని ఆరోపించారు. కబ్జాలకుపాల్పడిన వారిపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వం పేదలకు ఇళ్లపట్టాలు మంజూరు చేసిన స్థలంలోనే డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలడి డిమాండ్ చేశారు. దళితుల అభ్యున్నతికి సిఎం కెసిఆర్ మంత్రి కెటిఆర్, సాంఘీక సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎనలేని కృషి చేస్తున్నారని తమ సమస్యలను సైతం పరిష్కరించాలని కోరారు. అలాగే బాలానగర్, కూక ట్‌పల్లి ఎమ్మార్వోలు కబ్జాదారుల నుంచి లంచం తీసుకుని ప్రభుత్వం ఏర్పరిచిన బోర్డులను కూడా తీయించారని ఆరోపించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభత్వభూమిని కాపాడి దళితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్యే అనుచరులు మాభూమి కబ్జా చేస్తున్నారు

సీనియర్ సిటిజన్ పుష్పవతిరెడ్డి ఆవేదన

హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త: శేరిలింగంపల్లి శాసన సభ్యులు, అరికెపుడి గాంధీ, హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్‌లు ఇప్పటికే తమ భూమనిని కబ్జా చేశారని మిగిలిన కొంత భూమిని కూడా తమ అనుచరుల ద్వారా కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని సినీయర్ సిటీజన్ హైదర్‌గూడకు చెందిన ఏ.పుష్పవతిరెడ్డి ఆరోపించారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో న్యాయవాది శివశంకర్‌తో కలిసి ఆమె వివరాలు వెల్లడించారు. హైదర్‌నగర్‌లోని సర్వే నెం 100లో 2006లో తాము మూడువేల గజాల భూమిని కొనుగోలు చేశామన్నారు. అయితే 97సర్వేనెంబర్‌లోని భూమిని వంద సర్వేనంబర్‌లోగల తమభూమిలో ఉన్నట్లు తప్పుడు పత్రాలు సృష్టించి ఇటీవల తాము కొనుగోలు చేసినదాంట్లో 1700గజాలు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టారని మళ్లీ మిగిలిన 1300గజాల స్థలాన్ని కూడా అన్యాయంగా ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారంటూ రోదించారు. వీరి ఆగడాలపై ప్రశ్నిస్తే తమను బెదిరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు స్పందించి తనకు న్యాయం జరిగేలా చూడాలని ఆమె విన్నవించారు.

బిఆర్ఎస్‌లో చేరికలు

పార్టీకండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్, జూన్ 9 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపల్ భౌరంపేట పరిధి 18వ వార్డుకు చెందిన పలు పార్టీల నాయకులు పల్పునూరి బల్వంత్‌రెడ్డి, చౌదరి, 17వ వార్డుకు చెందిన కాసాని బాలకృష్ణలు శుక్రవారం ప్రభుత్వ విప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ వారికి పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ అందిస్తున్న సుపరిపాలనకు ఆకర్షితులై నేడు బిఆర్ఎస్‌లో పెద్దసంఖ్యలో చేరుతున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ, ఫాక్స్ చైర్మన్ బాల్‌రెడ్డి, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

జూబ్లీహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపినాథ్

కార్మికనగర్ చౌరస్తాలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహా న్ని ఆవిష్కరిస్తున్న శాసన సభ్యులు మాగంటి గోపినాథ్

యూసుఫ్‌గూడ, జూన్ 9, ప్రభాతవార్త : భారతరత్న రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని బిఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపినాథ్ అన్నారు. శుక్రవారం రహ్మత్‌నగర్, కార్మిక నగర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్స వాలలో దళిత బందు లబ్దిదారులతో కలిసి, స్థానిక కార్పోరేటర్‌లు సిఎన్‌రెడ్డి, రాజ్‌కుమార్ పటేల్‌లతో కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సంస్కర్త, అంటరాని తనం, కులనిర్మూలన కోసం ఎంతో కృషిచేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నూతనంగా నిర్మించిన తెలంగాణ సచివాలయానికి డాక్టర్ బిఆర్ఎస్ అంబేద్కర్ పేరు పెట్టడం చాలా గొప్ప విషయమని అన్నారు. అదేవిధంగా యూసుఫ్‌గూడ బస్తీ వద్ద ఏర్పాటుచేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కూడా పూల మాలలు వేసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షులు డి.సంజీవ, కృష్ణమోహన్ విజయ్‌సింహా, సుబ్బరాజు, రవిశంకర్, లింగరాజు, ధనూజ, ప్రవంతి, కళ్యాణి, ఆదిలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ఆంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కార్పొరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, జూన్ 9 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్ కమ్యునిటీ హాల్ ఆవరణలో ఉన్న ఆంగన్వాడీ కేంద్రాన్ని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ ఆకస్మికంగా సందర్శించి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కేంద్రాల ద్వారా ఆరు సంవత్సరాలకన్నా తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు, గర్భిణీలకు ప్రతిరోజు ఒక పోషకమైన భోజనాన్ని 'ఆరోగ్య లక్ష్మీపథకం' కింద అందిస్తున్న సదుపాయాలను అంగన్వాడీ టీచర్ నర్సమ్మను అడిగి తెలుసుకున్నారు. బియ్యం, పప్పు, వండిన అన్నంతో పాటు ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు. త్వరలోనే అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు, గర్భిణీలకు ఆరోగ్యలక్ష్మి పథకం కింద సదుపాయాలు, వసతులపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగాకేంద్రంలో వసతులు, పిల్లల హాజరుపట్టిక, గర్భిణీ స్త్రీలకు కేంద్రం నుంచి లభించే సదుపాయాలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో బిజెపి నగర నాయకుడు ఎ.వినయకుమార్, నేతలు శ్రీకాంత్, ఎం.ఉమేశ్; దోనేటి సత్యం, ఆనంద్‌రావు, కేంద్రం ఆయా మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుడి మృతి

సాగర్ మృతదేహం వద్ద నివాకులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

నిజాంపేట, జూన్ 9 ప్రభాతవార్త : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు సాగర్ యాదవ్ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు సాగర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి పార్టీ ఎల్లప్పుడు మీకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

చేప ప్రసాదం వేసుకున్న ప్రభుత్వ విప్

చేప ప్రసాదాన్ని వేసుకుంటున్న ప్రభుత్వ విప్ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు, బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్

అఫ్జల్‌గంజ్, జూన్ 9ప్రభాతవార్త: మృగ శిర కార్తెను పురస్కరించుకుని శుక్రవారం ప్రభుత్వ విఫ్ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు,నాంపల్లి నియోజక వర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్ ఆనంద్‌కు మార్‌గౌడ్ చేప ప్రసాదాన్ని వేసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి యేటా మృగశిర కార్తె సందర్భంగా చేప ప్రసాదాన్ని వేయించుకుంటున్నట్లు తెలిపారు.

బత్తిని కలిసిన నాయకులు

బత్తిని కుటుంబ సభ్యులతో ఉద్యమ నేత ఆర్వీమహేందర్‌కుమార్

గన్‌ఫౌండ్రి,జూన్ 9ప్రభాతవార్త: మృగ శిర కార్తెను పురస్కరించుకుని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఆస్తమా గ్రస్తులకు బత్తిని సోదరులు అందించే చేప ప్రసాదం ఆనవాయితీగా వస్తుంది.ఈ సందర్భంగా చేప ప్రసాదం శిబిరంలో ఉన్న బత్తిని సోదరులను తెలంగాణ ఉద్యమ

భక్తుల పాలిట కల్పతరువు...పోచమ్మ తల్లి

-పోచమ్మతల్లి విగ్రహా పునఃప్రతిష్ట వేడుకల్లో ఎమ్మెల్యే

నందిగామ జూన్9,ప్రభాతవార్త :

కొలిచే భక్తుల కొంగుబంగారమై వెలుగొందుతున్న శ్రీ పోచమ్మ దేవత భక్తుల పాలిట కల్ప తురవని,అమ్మవారి ఆశీస్సులు అందరికి ఉండాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు.శుక్రవారం నందిగామ మండలం చేగూరు గ్రామంలో సర్పంచ్ మామిళ్ల సంతోష-విఠల్ దంపతులు స్వంత ఖర్చులతో పునప్రతిష్టించిన పోచమ్మ దేవతా వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామదేవతాగా వెలుగొందే పోచమ్మ దేవతా కరుణ,కృపా, కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,సిరిసంపదలతో ఆరోగ్యంతో విల్లసిల్లాల ని అమ్మోరు తల్లిని వేడుకున్నారు.వేడుకలు సందర్భంగా భకనత జన కోటికి అన్న దానం నిర్వహించారు.ఈ శుభసందర్భంగా అమ్మోరు తల్లికి మహిళలు బోనలాతో నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు.ఈ వేడుకల్లో నందిగామ ఎంపి పి ఎం.ప్రియాంక,మాజీ ఉమ్మడి మండలాల ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్,సర్పంచ్ లు బండి నీలమ్మ రాజు,జెట్ట కుమార్,బుయ్యనీ రజనీత వీరేందర్ గౌడ్,తీగాపూర్ రమేష్,మాజీ ఎంపిటిసి దేవెందర్ యాదవ్,కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్,చేగూరు సింగిల్ విండో చైర్మన్ అశోక్,మేండే కృష్ణా,పట్వారీ శ్రావణ్,తుక్కుగుడెం రవి,గోపాల్, కార్తీకేయ,జంగయ్య,నరేందర్,శివ,తదితరులు పాల్గొన్నారు.



పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

చేగూరులో శుక్రవారం జరిగిన పోచమ్మదేవతా పూజ కార్యక్రమంలో మత్స్యకార్మిక శాఖ మంకాల శ్రీశైలం,కాంగ్రెస్ సీనియన్ నాయకులు ఆవుల శివ,గుణుగూర్తి రాజ శేఖర్,వార్డు మెంబర్ అనసూయ,కావలి బీమయ్య,నర్సింహ్మా,పబ్బే మల్లేష్, సుధా కర్,మంగలి మహేష్,శంకర్,ప్రశాంత్,శరత్,పవన్,వంశీలు,పాల్గొన్నారు.

మత్స్యకారులకు ప్రభుత్వం చేయూత

-ఫిష్ ఫుడ్ రుచులు అందరూ ఆస్వాదించాలి
-జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

మత్స్యకారులు తయారు చేస్తున్న ఫిష్ ఫుడ్‌ను పరిశీలిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

వికారాబాద్,జూన్ 9, ప్రభాతవార్త:

మత్స్యకారులకు చేపల పంపిణీ చేసి వారి ఆర్థికాభివృద్ధి కి ప్రభుత్వం చేయూతనం దిస్తుందని జడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతర ణ దశాబ్ది ఉత్సవాలో భాగంగా శుక్రవారం వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్‌లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఫిష్ ఫుడల్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌ప ర్సన్ సునీతారెడ్డి ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మిషన్ కాకతీయ చేపట్టడంతో మండు వేసవిలో సైతం చెరువులు జలకళను సంతరించుకున్నాయని అన్నారు. చెరువుల పూడిక తీస్తే వేసవిలో ా చెరు వుల్లో సమృద్ధిగా నీళ్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఆ చెరువులలో చేపల పెంపకంతో మత్స్యకారులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. మత్స్యకారులు ఏర్పాటు చేసిన ఫిష్ ఫుడు రుచులు ప్రజలు రుచి చూడాలని పిలుపునిచ్చారు. ఫిష్ తో వండిన బిర్యానీలు, కర్రీలు,వేపుడులు పెట్టారని, అక్కడికి వెళ్లి కొ ంగోలు చేస్తే మత్స్యకారుల ను ప్రోత్సహించినట్లు ఉంటదని తెలిపారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న జడ్పీ భవన నిర్మాణ ప ఎలను చైర్‌పర్సన్ సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పి డిప్యూటీ సీఈఓ సుభాషిని, మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

చేగూరులో గులాభీ గుభాళింపు..!

-ఒకే పార్టీలోని ఇరువురి నేతలు విందులు
-పండగ వాతావరణాన్ని తలపించిన వైనం

నందిగామ జూన్9,ప్రభాతవార్త :

సంచలనాత్మక రాజకీయాలకు పెరేన్నికగన్న చేగూరు లో గులాభీ గుభాళించింది.అధికార బిఆర్ఎస్ పార్టీకి చెందిన పేరేన్నికగల్ల ఇరువురు నేతలు శుక్రవారం విం దులు నిర్వహించడంపై సర్వత్ర చర్చనీయాంశమైంది. నందిగామ మండలం చేగూరు గ్రామంలో సర్పంచ్ మామిళ్ల సంతోష విఠల్ దంపతులు స్వంత ఖర్చులతో పోచమ్మ గుడిని నిర్మించి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యా దవ్ ,రాజకీయ ప్రముఖులు హాజరైయ్యారు.ఈ సంద ర్భంగా సర్పంచ్ ,భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇదిలా ఉంటే నందిగామ ఎంపిపి ఎం.ప్రియాంక శివశంకర్ గౌడ్ దంపతులు తమ స్వం త ఫాంహౌజ్‌లో విందు నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌల పల్లి ప్రతాప్ రెడ్డి,షాద్‌నగర్ ఎఎంసి మాజీ చైర్మన్ నారాయణ రెడ్డిలు,మాజీ జడ్పివైస్ చైర్మన్ ఎన్.నవీన్ రెడ్డితో పాటు ఉమ్మడి మండలాల రాజకీయ ప్రముఖ లు నేతలు హాజరుకావడంపై మండలంలో సర్వాత్రా చర్చానీయాంశమైంది.ఓకే పార్టీలోకి ప్రధానమైన ఇరు వురు నేతలు ఒకే రోజు విందు ,వినోదాలు నిర్వహించ డంలో నందిగామ మండలంలో రాజకీయాలు వేడెక్కిన ట్లు ఈ ప్రాంత వాసులు విశ్వసిస్తున్నారు.ఏది ఎమైన నందిగామ మండలానికి తలమానికమైన చెగూరులో జరుగుతున్న తతంగంపై చర్చనీయాంశమైంది.ఇదిలా ఉంటే నేతల,నాయకుల,కార్యకర్తల జోష్‌తో అధికార బిఆర్ఎస్ పార్టీలో గులాభీ గుభాళించింది.

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నెంబర్‌వన్ : చైర్మన్

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 9, ప్రభాతవార్త:

పోచారం మున్సిపాల్టికి ఆసరా పథకం కింద 1544 మందికి నెలకు 45 లక్షల రూపాయలు ప్రభుత్వం పంపిణీ చేస్తుందని మున్సిపల్ చైర్మన్ బి.కొండల్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సంక్షేమ పథకాల దినోత్సవ కార్య క్రమంలో భాగంగా శుక్రవారం పెన్షన్ లబ్దిదారులకు చైర్మన్ బి. కొండల్ రెడ్డి శాలు వా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు లో దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం నెంబర్‌వన్ స్థానంలో ఉందని అన్నారు. పేదల కు దళిత బంధు, రైతు బంధు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుభీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు.

పోచారం మున్సిపల్‌లో 38 మందికి కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

సంక్షేమ పథకాల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద మున్సిపల్ పరిధిలోని 38 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసినట్లు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రెడ్యా

పోచారం మున్సిపల్ ఆఫీస్ వద్ద ఆసరా పెన్షన్‌దారులను శాలువా కప్పి సత్కరిస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

నాయక్, మున్సిపల్ మేనేజర్ నర్సింహులు, ఏఈ. నరేశ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంటు బాలేశ్, కో ఆప్షన్ సభ్యుడు అక్రం అలీ, బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్య దర్శి ఎన్. శేఖర్ ముదిరాజ్, నాయకులు నర్రి కాశయ్య, బి. జగన్‌మోహన్ రెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, సామల బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల సమస్యలు తీర్చేందుకు వీబీఓలు

ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్‌లో విలేజ్ బస్ అధికారుల సేవలను ప్రారంభిస్తున్న మున్సిపల్ కమీషనర్ వేమనరెడ్డి, ఎస్ఐ అశోక్, డిఎం ఈసు

ఘట్‌కేసర్, జూన్ 9, ప్రభాతవార్త:

ఆర్టీసీ ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేసేందుకు వినూ త్నంగా విలేజ్‌బస్ ఆఫీసర్లను అందుబాటులోకి తేవడం అభినందనీయమని ఘట్‌కే సర్ మున్సిపల్ కమీషనర్ పి.వేమనరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్ ఆవరణ లో శుక్రవారం ఆర్టీసీ వినూత్నంగా ప్రవేశ పెట్టిన విలేజ్‌బస్ ఆఫీసర్ల సేవలను ఆయ న ఎస్ఐ డి.ఆశోక్‌తో కలిసి ప్రారంభించారు. ప్రయాణికులకు మెరుగైన ప్రజార వాణాను అందిస్తున్న ఆర్టీసీని అందరూ ఆధరించాల్సీ న అవసరముందన్నారు. ఆర్టీసీ అధికారులు మాట్లాడుతూ గ్రామాల ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు చెంగిచర్ల డిపో నుంచి విలేజ్‌బస్ అధికారి పేరుతో నియమించబడిన అధికారి అందుబాటులో ఉంటారని తెలిపారు. పాఠశాల, కళాశాల విద్యార్థులతో పాటు వృద్దులు, వికలాంగులకు రాయితీపై బస్‌పాసులను అందిస్తూ సామాన్య ప్రజలను, ఉద్యోగులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం ఆర్టీసీకే సాధ్యమన్నారు. ఈసందర్భంగా ఇద్దరు వీబీఓలకు కిట్స్‌ను వారు అందజేసి బాధ్య తలను అప్పగించారు. ఈకార్యక్రమంలో చెంగిచర్ల డిపోమేనేజర్ ఈసు, సహాయ మేనేజర్లు (ట్రాఫిక్) ఆనందరావు, సుబ్రమణ్యం (మెకానికల్), బస్‌స్టేషన్ మేనేజర్ వెంకటేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

- ప్రధానోపాధ్యాయుడు కట్టెల జగదీష్

బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

యాచారం, జూన్ 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని మొండిగౌరెల్లి గ్రామంలో ప్రభుత ్వ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యా య బృందం శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయుడు కట్టెల జగదీష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకు కృషి చేయాలని అన్నారు. ఇంటింటి ప్రచారం చేపట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అవగాహన కల్పించారు. మన ఊరు - మన బడి కార్యక్రమంతో ప్రభుత ్వ పాఠశాలల్లో సౌకర్యాలు కలిగాయన్నారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలను సర్కారు బడుల్లో చేర్పించాలన్నారు. ఇంగ్లీష్ మీడియంలో విద్య, ఉచితంగా పాఠ్య, నోట్ పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ ్న భోజనం కూడా అందజేస్తున్నట్లు తెలి పారు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలన్నారు. శుక్రవారం గ్రామంలోని మాధం క్రిష్, సంగేం వర్షిత్, కర్నాటి ధనుష్‌లు పాఠశాలలో ప్రవేశం పొందారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

కెసిఆర్ ఎన్ని ఉత్సవాలు జరిపినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు

-ఎంపిటిసి లక్ష్మీపతిగౌడ్

యాచారం, జూన్ 9 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని నల్లవెల్లి ఎంపిటిసి లక్ష్మీపతిగౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కెసిఆర్ నేడు చందాల రూపంలో స్వీకరించి నిధులతో ఉత్సవాలు జరుపుతున్నారని తీ వ్రంగా ఆరోపించారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, దళిత బంధు అన్ని మాయమాటలు చెప్పి నేడు బీసీ బంధు, బీసీ సంక్షేమం చెప్పడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. అప్పు చేసి పప్పు కూడు అన్న చందంగా తెలంగాణ రాష్ట్ర పరిస్థితి ఉన్నదని దు య్యబట్టారు. తెలంగాణ రాష్ట్రం మరో వెనుజులా, శ్రీలంకల ఆర్థిక పరిస్థితి లా చిన్నాభిన్నం కానుందన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, మార్పు కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వ మేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

రైలు కింద పడి జహీరాబాద్ వాసి ఆత్మహత్య

శంకర్‌పల్లి, జూన్ 9 ప్రభాతవార్త: శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ పరిధిలో జహీరా బాద్‌కు చెందిన దాసరి లక్ష్మారెడ్డి (67) రైలు కిందపడి ఆత్మహత్య చేసుకు న్నాడు. ఈ సంఘటన గురువారం రాత్రి జరిగింది. అయితే శుక్రవారం ఉద యం స్థానికులు గమనించి రైల్వే అధికారులకు సమాచారం అందించారు. సంఘటన ప్రదేశానికి చేరుకున్న వికారాబాద్ రైల్వే పోలీసులు మృతదేహాన్ని వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ వైపు ఎందుకు వచ్చాడు, రైలు కింద పడి ఆత్మహత్య ఎందుకు చేసు కోవాల్సి వచ్చిందనే వివరాలు తెలియరాలేదు. వికారాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మైసిగండి మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న కమిషనర్

మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న కమిషనర్

కడ్తాల్,జూన్ 09 ప్రభాతవార్త :

మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ అమ్మవారిని ఎపి అండ్ తెలంగాణ ఇన్‌కం ట్యాక్స్ కమిషనర్ ఐఆర్ఎస్ జీవన్‌లాల్ శుక్ర వారం దర్శించు కున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. వారు మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహంతో అందరికి సుఖసంతోషాలు కలగాలని తెలిపారు. కమిషనర్ వెంట కుటుంబ సభ్యులు, గూడూరు, కడ్తాల్ సర్పంచ్ గూదరు లక్ష్మినరసింహారెడ్డి, ఆలయ అర్చకులు ఉన్నారు.

విద్యార్థులు వసతి గృహాలలో చేరండి

మర్పల్లి జూన్ 9 ప్రభాతవార్త :

మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు తెలుగు ఇంగ్లీష్ మీడియంలో చదువుకునే బాల బాలికలు ఎస్సీ బాలుర బాలికల వసతి గృహాల్లో చేరాలని వార్డెన్ తుల్జారాం కోరారు మర్పల్లి సిరి పురం పట్లూర్ లలో వసతిగృహాలు గలవని తమకు అనుకూల మైన వసతిగృహాల్లో చేరవచ్చని తెలిపారు సంక్షేమ బాటలో బాగంగా శుక్రవారం నాడు మండలంలోని గుండ్లమర్పల్లి పిల్లి గుండ్ల గ్రామాల్లో వారు ఇంటింటి వెలి విద్యార్థులు వసతిగృ హాల్లో చేరాలి కోరారు వసతి గృహాల్లో నాణ్యమైన బోజనం వసతి కల్పించడం జరుగుతుందని తెలిపారు ఈకార్యక్రమంలో సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి నరసింహస్వామి ఆలయానికి భూమి విరాళం

దాతలు ఇచ్చిన భూములకు రక్షణ బోర్డులు ఏర్పాటు చేస్తున్న యాదాద్రి దేవస్థాన కార్యనిర్వహణాధికారి గీత

మొయినాబాద్, జూన్ 9 ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామికి దాతలు దానం చేసిన భూమిని శుక్రవారం దేవస్థాన కార్యనిర్వహణాధికారి గీతకు అప్పగించారు. సర్పంచ్ పట్లోళ్ల జనార్థన్‌రెడ్డి, తహసీల్దార్ అశోక్ కుమార్ చేతుల మీదుగా ఆలయ ఈవోకి అందజేశారు. దానం గా అందజేసిన రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం నజీ బ్‌నగర్, కనకమామిడి గ్రామంలో 1.27 గుంటలు, ఒక ఎకరం భూమి రక్షణకు ఈవో ఆధ్వర్యంలో సైన్ బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ భూములను దానపూర్వకంగా లక్ష్మీనరసింహస్వామి కి అందజేసిన దాతలకు చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్ర మంలో సహాయ కార్యనిర్వహణాధికారి జి.శ్రవణ్‌కుమార్, పర్య వేక్షకులు ఏ.సత్యనారాయణ శర్మ, ఉప కార్యనిర్వాహక ఇంజి నీర్ మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ జనార్థన్ రెడ్డి, భూదాతలు షాపు రం వెంకట్‌రెడ్డి, షాపురం హరిప్రసాద్‌రెడ్డి, నరేందర్, కోట్ల భూ తంరెడ్డి, అంతిరెడ్డి గారి మోహన్‌రెడ్డి, షాపురం నర్సింహారెడ్డి, మల్‌రెడ్డి గారి శ్రీనివాస్‌రెడ్డి, మొయినాబాద్ తహసీల్దార్ అశోక్ కుమార్, అంతిరెడ్డిగారి మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పైలెట్ హయాంలోనే తాండూరు హైలెట్

-ఎమ్మెల్యే సహకారంతో ప్రతి గ్రామానికి రూ.50 లక్షల నిధులు

-ఎంపిటీసీల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ చారీ

బండపల్లిలో సీసీ రొడ్డు పనులను ప్రారంభిస్తున్న వెంకటేష్‌చారీ

పెద్దేముల్, జూన్ 9, ప్రభాతవార్త:

ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని, పైలెట్ హయం లోనే తాండూరు హైలెట్‌గా నిలిచిందని యంపిటీసీల ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షులు వెంకటేష్‌చారీ అన్నారు. శుక్రవారం పెద్దే ముల్ మండలం బండపల్లి గ్రామంలో రూ.50లక్షల నిధులతో సీసీ రొడ్లు, మురుగుకాలువల పనులను సర్పంచ్ రమేష్‌తో కలిసి చారీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేష్‌చారీ మా ట్లాడుతూ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో రూ.50లక్షల నిధులతో చేపడుతున్న పనుల ద్వారా తాండూరు ప్రాంత రూపురేఖలు మారుతున్నా యని అన్నారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి హయంలోనే పల్లెలు అభి వృద్ధి పథంలో పయనిస్తున్నాయని అన్నారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా పైలెట్ రోహిత్‌రెడ్డి నిలిచారని గుర్తుచేశారు. తాండూ రు ప్రాంత ప్రజల ఆదరణ చూస్తే రోహిత్‌రెడ్డి మరో 20 ఏళ్ళు ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ప్రజాసంక్షేమం, అభివృద్ధే సిఎం కేసిఆర్ లక్ష్యమని, అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాఘవేందర్, గ్రామపెద్దలు రవి, యువకులు బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మీ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు

మేడ్చల్, జూన్ 9. ప్రభాతవార్త ః

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్ర వారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ సంక్షేమ సంబురాల్లో గౌడవెల్లి గ్రామానికి చెందిన 8 మంది లబ్ధిదారులు కళ్యాణలక్ష్మీ చెక్కులను అందుకున్నారు. చె క్కులను అందుకున్న లబ్ధిదారులు కార్యక్రమ అనంతరం గ్రామ నేతలతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్ పాల్గొన్నారు.

గౌడవెల్లి గ్రామానికి చెందిన కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులు

సిఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎమ్మెల్యే

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్ జూన్9,ప్రభాతవార్త :

సిఎం రిలీఫ్ ఫండ్ పథకం ఆపదలో ఉన్న వారికి శ్రీరామరక్ష లాంటిదని రా జేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.శుక్రవారం శంషాబాద్‌లో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ....ఈ పథకాన్ని అర్హులైన అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సాతంరాయి కౌన్సిలర్లు సునీత దయానంద్ బద్రు నాయక్ సమక్షంలో పలువురు లబ్ధిదా రులకు మంజూరి ఆయన చెక్కులను అందజేశారు.ఎంతోమందికి ప్రాణదానం చేస్తున్న ఈ పథకం ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధతో ప్రవేశపెట్టారని దీనివల్ల లక్షలాదిమందికి మేలు జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ ఆర్డిఒ చంద్రకళ,శంషాబాద్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ చైర్మ న్,జడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్,ఎంపిపి జయమ్మ శ్రీనివాస్,కొలను సుష్మామహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,నార్సింగి మార్కె ట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి,తదితరులు హాజరైయ్యారు.

కట్టమైసమ్మ తల్లికి మంత్రి మల్లారెడ్డి ప్రత్యేక పూజలు

-సుతారిగూడలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

అమ్మవారిని దర్శించుకున్న మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, జూన్ 9. ప్రభాతవార్త ః

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని సుతారిగూడ చెరువు కట్టపై నూత నంగా నిర్మించిన ఆలయంలో కట్టమైసమ్మ విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాన్ని శుక్ర వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికశాఖ మంత్రి మ ల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిని ఆలయ నిర్వహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు రజిత వెంకటేష్, మల్లికార్జున్ ముదిరాజ్, పెంటయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ మున్సిపల్ వర్కింగ్ ప్రసిడెంట్ నరేందర్‌రెడ్డి, నాయకులు రవీందర్‌గౌడ్, జనార్థన్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ఎంతో మందికి లబ్ధి

కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి

మేడ్చల్, జూన్ 9. ప్రభాతవార్త ః

సంక్షేమ పథకాలతో ఎంతో మంది ప్రజలకు లబ్ధి చేకూరిందని గుండ్లపో చం పల్లి మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవత రణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మున్సిపాలిటిలో తెలంగాణ సం క్షేమ సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాన ఏర్పాటు అనంతరం సంక్షేమ పథకాల తో మున్సిపల్ ప్రజలు లబ్ధి పొందారని తెలిపారు. మున్సిపాలిటి పరిధిలో 1076 మందికి పెన్షన్‌లు అందుతున్నాయని, 228 మందికి ఇప్పటి వరకు కళ్యాణలక్ష్మీ చెక్కు లు వచ్చాయన్నారు. అదే విదంగా సుమారు 300 మందికి సీఎం రిలీఫ్ రిలీ ఫ్ ఫండ్ లబ్ధి చేకూరిందన్నా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, జైపాల్‌రెడ్డి, బాలరాజ్, హేమం త్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు దేవేందర్, జయశ్రీ జనార్థన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన బిఎన్‌రెడ్డి ట్రస్టు

ఆర్థిక సహాయం అందజేస్తున్న బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి

యాచారం, జూన్ 9 ప్రభాతవార్త

యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన ములి జంగ య్య కుమారుడు పుట్టుకతో మూగ, చెవిటి కావడంతో గతంలో ఎన్నో శస్త్ర చికిత్సలు చేసినా ఫలితం లేకుండా పోయింది. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న జంగయ్యకు బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం రూ. 20 వేలు నగదు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్‌లో వారి కు టుంబానికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆదుకుంటానని ఈ సంద ర్భంగా భరోసా ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు జంగయ్య కుటుంబా నికి అందేలా తన వంతు కృషి ఎల్లప్పటికీ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. భాదిత కుటుంబ సభ్యులు శేఖర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అవుశాపూర్‌లో కనుల పండుగగా చెరువుల పండుగ

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 9, ప్రభాతవార్త:

మండలంలోని అవుశాపూర్ గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సంద ర్భంగా రాం చెరువు వద్ద గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి ఆధ్వర్యంలో చెరువు పండుగ న